సర్వే పేరిట ప్రజలను మోసం చేయొద్దు

దొంతిలో సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

దొంతిలో స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, నవంబర్ 7 : ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ప్రజలను మోసం చేసేవిధంగా ఉండకూడదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దొంతి గ్రామంలో జరుగుతున్న సర్వేను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ కమలాద్రితో కలిసి పరిశీలించారు. పారదర్శకంగా ప్రజలకు ఎలాంటి నష్టం కలుగకుండా ఉండేలా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జడ్పీ మాజీ కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండలాధ్యక్షుడు రమణగౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మాజీ కో-ఆప్షన్ మెంబర్ లాయక్, ఎంపీడీవో నాగేశ్వర్, గిర్దవర్ కిషన్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీకుమార్, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, యాదగౌడ్, బుద్ధు ల భిక్షపతి, చిగుల్లపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సంతోష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, నాయకులు

చిలిపిచెడ్, నవంబర్ 7 : మండల బీఆర్ఎస్ నాయకుడు, గౌతాపూర్ గ్రామానికి చెందిన మాణిక్యరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం గౌతాపూర్‌లో దశదిన కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, మండల రైతు సమన్వయ మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, దుర్గారెడ్డి, లక్ష్మణ్, పోచయ్య, మనోహర్‌రెడ్డి, బీమయ్య, శంకరయ్య, నర్సింహారెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

మున్సిపల్‌లో జోరుగా పారిశుధ్య పనులు

కేసీఆర్ కాలనీలో పనులు చేస్తున్న పారిశుధ్య కార్మికులు

రామాయంపేట, నవంబర్ 7 : రామాయంపేట పురపాలికలోని పారిశుధ్య కార్మికులు పనులు జోరుగా చేస్తున్నారు. గురువారం పట్టణంలోని పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, కమిషనర్ దేవేందర్, మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని వార్డుల్లో పారిశుధ్య కార్మికులు మురుగు కాల్వలను శుభ్రం చేయడంతో పాటు వీధుల్లో చెత్తా చెదారాన్ని తీసివేశారు. విద్యుత్ దీపాలను వీధుల్లో అమర్చారు.

పశువులకు లంపీస్కిన్ టీకాలు

పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న డాక్టర్ శ్రీనివాస్

రామాయంపేట, నవంబర్ 7 : పశువులకు ముందస్తుగా గాలికుంటు, లంపీస్కిన్ టీకాలను అందిస్తున్నట్లు డి. ధర్మారం పశువైద్యుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం రామాయంపేట మండలంలోని దంతెపల్లిలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు గర్భాధారణ, చికిత్సలతో బాటు గాలికుంటు వ్యాధి, లంపీస్కిన్ టీకాలను వేశారు. గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం వల్ల పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పాడి రైతులు, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్ర యాదగిరి, పజల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న యూత్ సభ్యులు

నిజాంపేట, నవంబర్ 7 : నిజాంపేటకు చెందిన గెరుగంటి శివ కుమార్ నెల రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు దాతలు రూ.65 వేల ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని గురువారం బాధిత కుటుంబానికి గ్రామ యూత్ సభ్యులు అందజేశారు. సభ్యులు జీపీ స్వా మి, గెరుగంటి బాబు, పంజా బాబు, వడ్ల నాగ రాజు, జాల రవి, మాసుల నాగరాజు, పవన్, రాజు, మధు, షాదుల్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

గెలుపోటములు సమానంగా చూడాలి

జిల్లా విద్యాధికారి రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 7 : క్రీడలు విద్యార్థి దశలో ఎంతో ఆనందాన్ని ఇస్తాయని, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా చూడాలని, ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అండర్ -14 విభాగంలో బాలుర, బాలికల జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక కోసం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఈవో రాధాకిషన్ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేశ్ డీఈవో అభినందించారు.

బాలుర విభాగంలో చేగుంట మండలానికి ప్రథమ బహుమతి

అండర్-14 బాలుర విభాగం ప్రథమ బహుమతి చేగుంట మండలం కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి పాపన్నపేట మండలం సాధించింది. బాలికల విభాగంలో ప్రథమ బహుమతి పాపన్నపేట మండలం, ద్వితీయ బహుమతి వెల్దుర్తి మండలం నిలిచింది. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ పరంజ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు కిశోర్, నాగరాజు, చంద్రమోహన్, మధుసూదన్, వినోద్‌కుమార్, అశోక్, రవి, సత్యం, నరేశ్, శేఖర్, శ్వేత, మాలతి, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

చేగుంట మండల జట్టుకు బహుమతి ప్రదానం చేస్తున్న డీఈవో రాధాకిషన్

ఇన్సూరెన్సు పథకాలపై అవగాహన

రామాయంపేట, నవంబర్ 7 : ప్రభుత్వం అందజేస్తున్న ఇన్సూరెన్సు పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట డీసీసీబీ బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ మిట్టపల్లి రాజు, ఎఫ్ఎల్‌సీ మహేందర్ అన్నారు. గురువారం రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలోని డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో సిబ్బంది రైతులు, మహిళలు ఆర్థిక నేరాలకు పాల్పడవద్దని తెలిపారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్వర్యంలో మహిళా గ్రూపు సంఘాలకు, రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కోనాపూర్ రైతులు పాల్గొన్నారు. అనంతరం రైతులతో బీమా పత్రాలను ఆవిష్కరించారు.

పారదర్శకంగా కులగణన చేపట్టాలి

రామాయంపేటలో సర్వే చేస్తున్న టీచర్లు

రామాయంపేట, నవంబర్ 7 : పారదర్శకంగా కులగణనను చేపట్టాలని, ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీగా ఇంటి వివరాలను సేకరించాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య అన్నారు. గురువారం రామాయంపేట మండలం అక్కన్నపేటలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను సందర్శించి కార్యదర్శి ద్వారా వివరాలను సేకరించారు. సీఈవో వెంట రామాయంపేట ఎంపీడీవో షాజులుద్దీన్, ఏపీవో శంకర్, గ్రామ కార్యదర్శి సరిత, ఎన్యూమరేటర్లు ఉన్నారు. రామాయంపేట పురపాలికలోని 8, 9వ వార్డుల్లో జరిగిన సమగ్ర సర్వేలో టీచర్లు పాల్గొని ఇంటింటికి వెళ్లి కులగణన చేపట్టారు. కార్యక్రమంలో నవాత్ ప్రమోద్, సబ్బని శ్రీనివాస్, అనురాధ, శివరాజు, శ్రీధర్‌రెడ్డి, అపర్ణ, కవిత, మమత, పుష్పరాణి, జయమ్మ ఉన్నారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, నవంబర్ 7 : తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా నమోదు చేయాలని మెదక్ జిల్లా డీపీవో యాదయ్య అన్నారు. పెద్దశంకరంపేటలో పలు గృహాల్లో సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతి ఒక్కరూ సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలన్నారు.ఈవో వెంకట్రాములు, సిబ్బంది ఆనంద్, తదితరులు ఉన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, నవంబర్ 7: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఉపాధ్యాయులు చేస్తున్న ఇంటింటి వివరాల సేకరణ, స్టిక్కర్లు అతికించే కార్యక్రమాన్ని తహసీల్దార్ తనిఖీ చేశారు. వెల్దుర్తిలో జరుగుతున్న సర్వేను వివరాల సేకరణ, కుటుంబాల నిర్ధారణను ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ జయ భరత్ రెడ్డి, ఈవో బలరాంరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మెదక్‌లో..

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 7 : జిల్లా కేంద్రం మెదక్‌లో రెండో రోజు సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగింది. సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అంటిస్తున్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, నవంబర్ 7 : మండల వ్యాప్తంగా సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కొనసాగుతున్నది. ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు తెలుసుకుంటూ స్టిక్కర్‌ను అతికిస్తున్నారు. ఈ మేరకు నిజాంపేటలో జరుగుతున్న సర్వేను జడ్పీ సీఈవో ఎల్లయ్య పరిశీలించారు. ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీవో ప్రవీణ్,పంచాయతీ కార్యదర్శి నర్సింహులు ఉన్నారు.

పెద్దశంకరంపేటలో సర్వే తీరును పరిశీలిస్తున్న డీపీవో యాదయ్య

మెదక్‌లో పర్యటించిన న్యాక్ బృందం

కళాశాల అధ్యాపకులు సిబ్బందితో న్యాక్ బృందం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 7: మెదక్ జిల్లాకేంద్రంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ఢిల్లీకి చెందిన న్యాక్ బృందం బుధ, గురువారం పర్యటించింది. న్యాక్ చైర్మన్ వజిత్‌సింగ్ లక్రా, ముంబై యూనివర్సిటీ ఫిషరీష్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్ సరోజినీ బల్లార్డ్కర్, మంగళూరులోని ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ యూనివర్సిటీ మెంబర్ షాజహాన్ వాలీ బృందం కళాశాలలో విద్యాబోధన, సౌకర్యాలు, ఉత్తీర్ణత వివరాలు, తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం సభ్యులు మాట్లాడుతూ ఆడపిల్లలు తమ జీవితాలను పెండ్లితో ముగించకుండా ఉన్నత చదువులు అభ్యసించాలన్నారు. మంచి కెరీర్ ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పైజియా ఫాతిమా, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి న్యాక్ బృందానికి అన్ని వివరాలు తెలిపారు.

పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పోస్టాఫీస్‌ను ప్రారంభించి సేవల కరపత్రాన్ని ప్రదర్శిస్తున్న అధికారులు

వెల్దుర్తి, నవంబర్ 7 : బ్యాంకులకు ధీటుగా భారతీయ పోస్టల్ శాఖ అన్ని రకాల సేవలను అందిస్తున్నదని, వాటిని ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని తపాలా ఇన్స్పెక్టర్ సందీప్ కులకర్ణి అన్నారు. గురువారం వెల్దుర్తి మండల పరిధిలోని హస్తాల్‌పూర్‌లో పోస్టాఫీస్‌ను పలువురు అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఇందులో ముఖ్యంగా చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు, రికరింగ్ డిపాజిట్‌లతో పాటు బాలికలకు సుకన్య సమృద్ధి యోజన పథకం, మహిళా సమ్మన్ పథకం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లతో పాటు తపాలా బీమా, ఇండియా పోస్టు పేమెంట్స్ ద్వారా బ్యాంకింగ్ సేవలను సైతం పోస్టాఫీస్‌లు అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండురంగం, మాజీ ఎంపీటీసీ బాబు, మెయిల్ ఓవర్సీస్ విజయ్, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు మజర్, రఘురాములు, సృజన, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

శిశువులకు పౌష్టికాహారం అందించాలి

చిలిపిచెడ్ : చిట్కుల్‌లో అంగన్‌వాడీ పిల్లలతో నర్సాపూర్ సీడీపీవో హేమభార్గవి

రామాయంపేట, నవంబర్ 7 : శిశువులకు పౌష్టికాహారాన్ని సమయాను కూలంగా అందజేయాలని, శిశువు పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు పట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సృజన పేర్కొన్నారు. గురువారం రామాయంపేట పట్టణంలోని కేసీఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, రెడ్డి కాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా హాజరైన బాలింతలకు పలు సూచనలు సలహాలిచ్చారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్, నవంబర్ 7 : అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు నర్సాపూర్ సీడీపీవో హేమభార్గవి అన్నారు. మండల పరిధిలోని చిట్కుల్ అంగన్‌వాడీలో సెక్టార్ మీటింగ్‌కి సీడీపీవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకున్నప్పుడే పుట్ట బోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. మండల ఐసీడీసీ సూపర్ వైజర్ సంతోషిమాత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

చిలిపిచెడ్, నవంబర్ 7 : జిల్లా రైతులు ధాన్యంలో తేమ శాతం పరిశీలించి, తూకం వేయాని జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ సూచించారు. గురువారం మండలంలోని బండపోతుగల్, చిలిపిచెడ్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. మండల కేంద్రంలో ఓ రైతు సేంద్రియ వ్యవసాయంతో క్యాబేజీ, పచ్చిమిర్చి, టమాటా, కాకర వట్టి కూరగాయలు పండిస్తున్నారు. వాటిని జిల్లా వ్యవసాయాధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో భూపాల్, రైతులు అశోక్‌రెడ్డి, మాణిక్యరెడ్డి రైతులు పాల్గొన్నారు.

బండపోతుగల్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గోవింద్

ధాన్యాన్ని వేగంగా తరలించాలి

తూప్రాన్ : రావెల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

వెల్దుర్తి, నవంబర్ 7 : తూకం వేసిన ధాన్యాన్ని వేగంగా రైస్‌మిల్లులకు తరలించాలని తహసీల్దార్ కృష్ణ పీఏసీఎస్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం వెల్దుర్తిలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆర్ఐ జయభరత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు ధాన్యం తెచ్చిన ప్రకారం వరుస క్రమంలో ధాన్యాన్ని తూకం వేసి వాహనాలను ఏర్పాటు చేసి వెంటవెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని సూచించారు.

నాణ్యతా ప్రామాణాలు పాటించాలి

నిజాంపేట, నవంబర్ 7 : కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యంలో నాణ్యతా ప్రామాణాలు పాటించాలని మండల ఏవో సోమలింగారెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏవో సందర్శించారు. ఆయన వెంట ఏఈవోలు రాజు, కావేరి ఉన్నారు.

సన్న ధాన్యానికి బోనస్ అందించాలి

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 7 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా రూ.500 బోనస్ అందించాలని బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుభరోసా కింద ఎకరానికి రూ.7,500 ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం వానకాలం సీజన్ ముగుస్తున్నా ఇంత వరకు ఇవ్వలేదన్నారు. రైతుభరోసా ఇవ్వలేని ప్రభుత్వం బోనస్ ఎలా ఇస్తుందో అని దుయ్యబట్టారు.

నిజాంపేట : నందిగామలో ధాన్యం తేమశాతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ధాన్యం సేకరణ పక్కాగా చేపట్టాలి

తూప్రాన్, నవంబర్ 7 : రావెల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సక్రమంగా చేపట్టాలన్నారు.

దళారులకు అమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

గాజులగుడెం లో కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మెదక్ ఎమ్మెల్యేరోహిత్

పాపన్నపేట, నవంబర్7 : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు గురువారం పాపన్నపేట మండలంలోని గాజుల గూడెం, చిత్రియాల,బాచరం, లింగాయిపల్లి, చిక్కొగు, కొంపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. అంతకు ముందు లక్ష్మీనగర్‌లో లబ్ధిదారులకు రైతుబీమా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, చికోడ్ సొసైటీచైర్మన్ దత్తుగుప్తా, నాయకులు శ్రీకాంత్ అప్ప, ప్రశాంత్‌రెడ్డి, గౌస్, నరేందర్‌గౌడ్, నర్సింహులు , భరత్‌గౌడ్, నాని, శ్రీకాంత్‌రెడ్డి, రాజశేఖర్, సంగమేశ్, రైతులు ఉన్నారు.

మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ

మెదక్‌రూరల్, నవంబర్ 13 : మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. మెదక్ మండల పరిధిలోని రాయిన్‌పల్లి ప్రాజెక్టులో 1.672 లక్షల చేపపిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, సొసైటీ అధ్యక్షుడు రాంకిష్టయ్య , డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ పిషరీస్ హనుమంతరావు ఎమ్మార్వో లక్ష్మణ్‌బాబు, మాజీ ఎంపీటీసీ శ్రీహరి, మత్స్య శాఖ సిబ్బంది సంతోశ్, భరత్, డేవిడ్ ,మల్లేశ్, జయరాం, యాదగిరి, వాజిద్ మత్స్యశాఖ సహకార సంఘం నాయకులు ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

మెదక్‌రూరల్, నవంబర్ 7: సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. మెదక్‌మండల పరిధిలో మచవరంలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎమ్మార్వో లక్ష్మణ్‌బాబు, ఎంపీడీవో రఘు, మండల అధ్యక్షుడు శంకర్ , నాయకులు ఉన్నారు.

ఏడుపాయల వనదుర్గ భవానీమాత దర్శించుకున్న ఎమ్మెల్యే

పాపన్నపేట, నవంబర్ 7 : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఏడుపాయల వనదుర్గ భవానీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజాలు చేశారు ఆయన వెంట జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు ప్రభకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గౌస్, నరేందర్‌గౌడ్, నర్సింహులు ఇంద్రసేనారెడ్డి, భరత్‌గౌడ్,నాని, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఈపీఎఫ్' కార్యాలయాన్ని తరలించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

సిద్దిపేట టౌన్,నవంబర్ 7 : సిద్దిపేట ఈపీఎఫ్ కార్యాలయాన్ని తరలించే నిర్ణయాన్ని తక్షణమే కేంద్రం వెనక్కి తీసుకోవాలని హెచ్ఎంఎస్ బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇదారి మల్లేశం డిమాండ్ చేశారు. సిద్దిపేట రీజినల్ పీఎఫ్ కమిషనర్ అవినాష్ కుమార్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. సిద్దిపేట ఈపీఎఫ్ కార్యాలయాన్ని తరలించాలని కేంద్రం సర్క్యులర్ జారీ చేయడం బాధాకరమన్నారు.ఈపీఎఫ్ కార్యాలయంలో నేటి వరకు 2లక్షలకు పైగా కార్మికులు ఖాతాదారులుగా ఉన్నారని గుర్తు చేశా రు.కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈపీఎఫ్ కార్యాలయం ఇక్కడే ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నా రు. కార్యక్రమంలో సంఘం నేతలు మధు, లక్ష్మణ్,స్వామి రమేశ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానా

సిద్దిపేట టౌన్,నవంబర్ 7 : మద్యం తా గి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం గురువారం జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ట్రా ఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. నర్సాపూర్,ఎంపీడీవో చౌరస్తాతో పాటు రాజీవ్‌రహదారిపై పోలీస్ సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 20 మంది మందుబాబులను పట్టుకున్నామని, ఈ మేరకు సిద్దిపేట స్పెషల్ సెంకడ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరు పర్చగా వాహనదారులకు రూ.34,500 జరిమానా విధించారన్నారు.

పంట వ్యర్థాలను కాల్చొద్దు

రామాయంపేట, నవంబర్ 7: రైతులు వరి పంట కోతలను పట్టేముందు పంట జాగ్రత్తలు పాటించాలని రామాయంపేట వ్యవసాయ శాఖ అధికారి రాజ్‌నారాయణ అన్నారు. గురువారం రామాయంపేట పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పంటకోత ప్రయోగంపై రైతులకు సూచనలు ఇచ్చారు. పంట వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగులబెట్టవద్దని అన్నారు. వ్యర్థాలను తగులబెడితే పంటలో ఉన్న పోషకాలు నశించి పంటలో ఉన్న భూసారం పూర్తిగా ఖాళీపోయి రాబోయే పంట దిగుబడి ఏ మాత్రం కూడా రాదన్నారు. అధికారి వెంట ఏఈవో సాయి కృష్ణ, బోయిని స్వామి, సుభాష్ ఉన్నారు.

డాక్టర్ మోహన్ నాయక్ సేవలు స్ఫూర్తిదాయకం

నిజాంపేట, నవంబర్ 7 : అన్ని వర్గాల ప్రజలకు ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు అన్నారు. గురువారం నస్కల్ గ్రామానికి చెందిన తలారి అంజమ్మ బాలయ్య దంపతుల కూతురు శ్రీలేఖ వివాహానికి డాక్టర్ మోహన్ నాయక్ హాజరై పుస్తెమట్టెలను అందజేశారు. అనంతరం డాక్టర్ మోహన్‌నాయక్‌కు మాజీ ఎంపీపీ శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో రమావత్ రాజు, మాలవత్ బాబు, రవి, దుబాషి సంజీవ్ తదితరులు ఉన్నారు.

రైతు ధర్నాకుతరలిరావాలి

చిలిపిచెడ్, నవంబర్ 7 : రేపు (శనివారం) కొల్చారం మండల కేంద్రంలో ఎమ్మెలే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రైతు ధర్నాను చిలిపిచెడ్ మండలంలోని రైతులు పాల్గొన్ని విజయవంతం చేయాలని చిలిపిచెడ్ మాజీ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొల్చారంలో నిర్వహించే రైతు మహాధర్నాకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి హరీశ్ రావు హాజరవుతున్నారని తెలిపారు.

బ్యాగులు అందజేత

కొల్చారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం మనమరాండ్ల పుట్టిన రోజుకు అంగన్‌వాడీ టీచర్ చౌరిగారి మేఘమాల విద్యార్థులకు బ్యాగులు, పలకలు అందజేశారు. విద్యార్థులతో కలిసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఆయా ప్రమీల, చిన్నారులు ఉన్నారు.

-కొల్చారం, నవంబర్ 7

సమస్యలపై గళం వినిపిస్తా..

ఉపాధ్యాయుడికి సర్వీస్ రిజిస్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి మహేందర్‌రెడ్డి

మెదక్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : ఉపాధ్యాయుల సమస్యలపై శాసన మండలిలో తన గళం వినిపించి ఉపాధ్యాయులకు సేవ చేస్తానని పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి తెలిపారు. పీఆర్టీయూ టీఎస్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని 270 మంది ఇటీవల ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి నాకు మెదక్ జిల్లాతో అనుబంధం ఉందని తెల